క్లుప్తంగా

విద్యార్థినులకు అభినందన



విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం కేశవరావు

హిరమండలం: సాంఘిక శాస్త్ర వైద్య విజ్ఞానిక సదస్సులో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాణించారు. శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో జరిగిన సదస్సుకు దివ్య, శిరీష హాజరయ్యారు. కొలీజియం ప్రాజెక్టును ప్రదర్శించారు. ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ దేవానందరెడ్డి నుంచి అభినందనలు అందుకున్నారు. ప్రశంసాపత్రాలతోపాటు మెడల్స్‌ను సొంతం చేసుకున్నారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం కేశవరావు, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

నేత్ర చికిత్సలకు 20 మంది ఎంపిక



కంటి ఆపరేషన్ల కోసం బయలుదేరిన రోగులు

కొత్తూరు: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. 20 మందికి అంతర కుసుములు ఉన్నట్లు గుర్తించారు. వీరికి కంటి ఆపరేషన్ల కోసం శ్రీకాకుళంలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి ప్రత్యేక వాహనం ద్వారా తరలించారు. ఉచిత రవాణా, భోజనం సదుపాయం ప్రభుత్వ సమకూరుస్తుందన్నారు. శంకర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట



మాట్లాడుతున్న గండివలస ఆనందరావు

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ గండివలస ఆనందరావు అన్నారు. కొత్తూరు గ్రామ సచివాలయం-2లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.22,55,86,321లు ఖర్చు చేసినట్లు చెప్పారు. పేదలకు న్యాయం జరగాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి బట్టు, వీఆర్వో కల్యాణి, డీఏ శ్రావణ్‌రాజు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసరా నిధులు సద్వినియోగం చేసుకోవాలి



ఆసరా లైవ్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న మహిళా సంఘాల సభ్యులు

సరుబుజ్జిలి: డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఆసరా నిధులు సక్రమంగా వినియోగించుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జి.వి.శివానందమూర్తి కోరారు. అనంతరపుం జిల్లా ఉరవకొండ నియోజకర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డ్వాక్రా సంఘాలకు ఆసరా నిధుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సింధువాడ సచివాలయంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో కలిసి తిలకించారు. స్థానిక సర్పంచ్ కామేశ్వరి, సచివాలయం, వెలుగు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లోకి అంగన్‌వాడీ సిబ్బంది

కొత్తూరు: స్థానిక ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది మంగళవారం విధుల్లో చేరారు. పలు డిమాండ్ల సాధన కోసం 42 రోజులపాటు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె సోమవారం రాత్రితో విరమించిన విషయం విదితమే. కొత్తూరు ప్రాజెక్టు పరిధిలో 419 మంది పని చేస్తున్నారు. సమ్మె చేస్తున్న వారికి నోటీసులు ఇవ్వడంతో ఇదివరకే 105 మంది హాజరయ్యారు. సమ్మె విరమించిన తరువాత మిగిలిన 314 మంది విధుల్లో చేరారు.

సంక్షేమ పథకాలు అర్హులకు చేరువకావాలి

సరుబుజ్జిలి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ పేడాడ సూరపునాయుడు అన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమాన్ని పురుషోత్తపురం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. అయోధ్య రామాలయం, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ వంటి అంశాల్లో ప్రధాని మోదీ తన చతురత చూపారన్నారు. పశుసంవర్ధకశాఖ ఏడీ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఏపీఓ పార్వతి, వైద్యాధికారి బమ్మిడి జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.


ప్రగతి పథంలో పల్లెలు



పైడిజోగిపేట రోడ్డు



గోరింట సచివాలయం



పెనుబర్తిలోని ఓ వీధిలో వేసిన సిమెంట్ రోడ్డు

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- డిజోగిపేట, పెనుబర్తి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన
- ప్రజల ముఖాల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

గోరింట సచివాలయం పరిధిలో రూ.13.98 కోట్లతో అభివృద్ధి	
డీబీటీ	రూ.10,89,02,442
నాన్‌డీబీటీ	రూ.3,09,14,293

అభివృద్ధి కార్యక్రమాలు..	
నిర్మాణం	నిధులు
గ్రామ సచివాలయం	రూ.40 లక్షలు
రోడ్లు	రూ.77 లక్షలు
జల్ జీవన్ మిషన్	రూ.62.30 లక్షలు
ఇతర అభివృద్ధి పనులు	రూ.11.40 కోట్లు



పొందూరు: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పల్లెలను అన్ని విధాలా అభివృద్ధి చేశారు. గ్రామ సచివాలయాల్లోనే అన్ని సేవలు అందిస్తున్నారు. సంక్షేమ పథకాలను నేరుగా ఇంటివద్దకు అందిస్తున్నారు.

కొత్త కళ..

మండలంలోని గోరింట సచివాలయం పరిధిలో గోరింట, పెనుబర్తి పంచాయతీలున్నాయి. పెనుబర్తి పంచాయతీలో జనాభా సుమారు 2 వేల మంది, ఓటర్లు 1316 మంది, గోరింట పంచాయతీలో సుమారు 1500 మంది జనాభా ఓటర్లు 950 మంది ఉన్నారు. తరతారాలుగా తలరాతలు మారని పల్లెలు ఇవి. తాగేందుకు నీరు, గ్రామానికి రహదారులు, వీధుల్లో సీసీ రోడ్లు, పంచాయతీలకు భవనాలు లేవు. గత ప్రభుత్వాల్లో ఎప్పుడూ జరగని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకే జరిగింది. ప్రస్తుతం వాటి రూపురేఖలను రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. మౌలిక సదుపాయాలతో కొత్త కళ వచ్చింది.

ఇంటి వద్దకే ఆరోగ్య సేవలు..



వృద్ధాప్యం రావడంతో వైద్యం కోసం గ్రామం విడిచి వెళ్లలేని పరిస్థితి నాది. గ్రామంలోనే ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నారు. ఇంటింటికీ డాక్టర్లు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారు. ఉచితంగా రక్త పరీక్షలు చేస్తున్నారు. తనిఖీలతో పాటు మందులు అందజేస్తున్నారు. రేషన్, పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నాను.

– కూన ధర్మారావు, పెనుబర్తి గ్రామం

గౌరవంగా జీవిస్తున్నాం



జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల వద్దకే అన్ని సేవలను అందుబాటులోకి వచ్చాయి. గౌరవప్రదమంగా జీవనం సాగిస్తున్నాం. ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నారు. మా గ్రామానికి రహదారిని నిర్మించారు.

– పైడి శ్రీదేవి, పైడిజోగిపేట

దశాబ్దాల కల నెరవేరింది



దశాబ్దాల నుంచి పైడిజోగిపేటకు రహదారి లేదు. నాయకులు, అధికారులు పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదు. పొలం గట్లు, తుప్పలే రహదారిగా ఉండేది. ఎవరికైనా ఆరోగ్యం క్షీణిస్తే మోసుకుంటూ గోరింట వరకు తీసుకెళ్లి అక్కడి నుంచి వాహనంపై ఆస్పత్రికి తరలించేవారు. 108 వాహనం కూడా గ్రామంలోకి వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఇప్పుడు నేరుగా పెద్ద,పెద్ద వాహనాలే మా గ్రామానికి వచ్చేలా తారురోడ్డును నిర్మించారు.

– పైడి రాణాప్రతాప్, పైడిజోగిపేట

ఆడుదాం-ఆంధ్రా క్రీడలకు ఏర్పాట్లు పూర్తి

- నేటినుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు



ఆటల పోటీల నిర్వహణపై పీడీలు, పీఈటీలతో చర్చిస్తున్న అధికారులు

నరసన్నపేట: నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం-ఆంధ్రా ఆటల పోటీలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ ఎ.సింహాచలం, ఎంపీడీఓ బి.మధుసూదనరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం నుంచి ఆడుదాం-ఆంధ్రా ఆటల పోటీల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు. మంగళవారం ఏర్పాట్లును వీరు పీఈటీలు, పీడీలతో కలిసి పరిశీలించారు. స్త్రీలు, పురుషులు రెండు విభాగాల్లో మండల స్థాయిలో మొదటి స్థానాల్లో నిలిచిన వారికి ఈ పోటీలు నిర్వహిస్తారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. బుధవారం నుంచి నాలుగు రోజులు పోటీలు నిర్వహిస్తామని తహసీల్దార్ తెలిపారు. 40 టీములు రానున్నయని, ప్రశాంతంగా పోటీలు నిర్వహణకు వీలుగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. స్థానికులతోపాటు క్రీడాకారులు సహకరించాలని కోరారు. అధికారులు, పీఈటీలు సమన్వయంతో పని చేయాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఎంపీడీఓ తెలిపారు.

లెనిన్ స్ఫూర్తితో పోరాటాలు



కోమర్తి కాలనీలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: కమ్యూనిస్టు నేత లెనిన్ ఆశయాలు కొనసాగించేందుకు ఐక్యంగా కృషి చేద్దామని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎస్.నీలంరాజు అన్నారు. కోమర్తి కాలనీలో లెనిన్ వర్ధంతి సందర్భంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. నీలంరాజు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం ప్రపంచ దేశాలన్నింటిలో కమ్యూనిస్టు పార్టీ స్థాపనకు, అభివృద్ధికి లెనిన్ ఎంతో కృషి చేశారన్నారు. రష్యాలో అక్టోబర్ విప్లవాన్ని నిర్వహించి కమ్యూనిస్టు రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. ఆయన పోరాట పటిమను వివరించారు. న్యూ డెమోక్రసీ, పీఓడబ్ల్యూ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల



ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల తుది జాబితా వివరాలను రెవెన్యూ అధికారులు మంగళవారం విడుదల చేశారు. నియోజకవర్గంలో 259 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఆమదాలవలస మండలంలో 65,636 మంది ఓటర్లు, పొందూరులో 64,317 మంది, సరుబుజ్జిలిలో 28,097 మంది, బూర్జలో 34,510 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో సర్వీస్ ఓట్లు 2207, యువ ఓటర్లు 3648 మంది, వృద్ధ ఓటర్లు 3062 మంది, అంగవైకల్య ఓటర్లు 2190 మంది ఉన్నట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్లు ప్రచురించడంతో 6,554 ఓట్లు కొత్తగా నమోదు కాగా, 3,114 ఓట్లు తొలగించినట్లు చెప్పారు. ఓటరు జాబితాలు అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితా విడుదల చేసిన వారిలో తహసీల్దార్ ఎస్.గణపతిరావు, ఎలక్షన్ డీటీ మురళీధర్‌నాయక్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి రెండూ సమానంగా జరుగుతున్నాయని పాతపట్నం ఎమెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గొప్పిలి గ్రామంలో (గొప్పిలి నుంచి టిక్కలిపట్నం, మెళియాపుట్టి మహేంద్రతనయ) రహదారుల అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి పథకం ద్వారా మంజూరైన రూ.2.31 కోట్ల నిధులతో రహదారి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అభివృదోధ జరగలేదని ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఖండించారు. సీఎం జగన్ అందిస్తున్న సుపరిపాలనతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, దీనిని చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజలు మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం గొప్పిలి గ్రామంలోని జగనన్న కాలనీని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. సొంతింటి కల నెరవేర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలివాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు ఎండయ్య, సర్పంచ్ పల్లి జయసుధ, ఎంపీటీసీ సభ్యుడు కొల్లాన ఇందిర, మండల నాయకులు ఉదయ్ కుమార్, పల్లి యోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, అధికారులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చారు. పాతపట్నం, ఆమదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాలోని పలు సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను మంగళవారం ఏర్పాటు చేశారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్.ఎన్.పేట: రావిచెంద్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



సారవకోట: అలుదులో రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది



నరసన్నపేట: చిక్కాలవలసలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి, వైద్య సిబ్బంది



హిరమండలం: కల్లటలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ మేనక

ఆక్రమణలు తొలగించాలని వినతి

కొత్తూరు: మెట్టూరు బిట్-1 ఆర్‌ఆర్ కాలనీలో గల ఆక్రమణలు తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు మంగళవారం ఫిర్యాదు చేశారు. కాలనీలోని రిజర్వ్ స్థలాలను కొంతమంది ఆక్రమించుకున్నారన్నారు. ఆక్రమణలు తొలగించి అర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని విన్నవించారు. వంశధార నిర్వాసితులకు రెండోసారి అదనపు పరిహారాలు చెల్లించినప్పటికీ కొంతమందికి జమ కాలేదని, వారికి న్యాయం చేయాలని కోరారు.

ఇంటింటికీ సంక్షేమం

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



పొందూరు: తాడివలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: ఇంటింటికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని తాడివలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. తమకు అందుతున్న పథకాలపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలను సీఎం జగన్ చేరువ చేశారన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్నారన్నారు. మరళా సంక్షేమ పథకాలు అందాలంటు మరోసారి సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఎంపీపీ కిల్లి ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బి.సునీల్, నాయకులు తమ్మినైన కృష్ణకుమారి, చింతాడ ప్రసాద్, తమ్మినైన వాసుదేవరావు, పైడి పోలయ్య, గురుగుబెల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమ పాలన..

బూర్జ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలోని చీడివలస గ్రామ సచివాలయం పరిధిలో కొల్లివలస, సుంకరాడ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించారు. మళ్లీ వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక సర్పంచ్ జీడి వేణు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



బూర్జ: కొల్లివలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్

ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

ఆమదాలవలస: పెన్షనర్ల వయోభారం దృష్ట్యా వారి సౌకర్యార్థం స్థానిక ఎస్టీఓ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ల స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్దనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎస్టీఓకు సంఘం ద్వారా వినతిపత్రాన్ని అందజేశామని, దానిపై స్పందించిన ఎస్టీఓ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 29వ తేదీలోగా పెన్షనర్లందరూ తమ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్టీఓ సువర్ణరాజుకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనుల పరిశీలన



కిలంతరలో జల్ జీవన్ మిషన్ ద్వారా వేసిన పైప్‌లైన్లను పరిశీలిస్తున్న కేంద్రం బృందం

బూర్జ: మండలంలోని బూర్జ, కిలంతర, తిమడాం, గోపిదేవిపేట, ఏపీ పేట, కె.కె.రాజపురం, జంగాలవలస, అన్నంపేట తదితర గ్రామాల్లో కేంద్రం బృందం మంగళవారం పర్యటించింది. కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మాణం చేపట్టిన జల్ జీవన్ మిషన్, ఐఎస్ఎల్, ఎస్‌డబ్ల్యూపీసీలు, వీడబ్ల్యూఎస్సీలను పరిశీలించారు. పథకాల నిర్వహణ, పనితీరు, ప్రజాప్రయోజనాలను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ, వాటర్ శాంపిల్స్, క్లోరినేషన్, పారిశుద్ధ్యం, నీటి సామర్థ్యం, తాగునీటి కుళాయిలు నిర్వహణపై ఆరా తీశారు. కేంద్రం బృందం సభ్యులు నవీన్ పూరి, సంజీవ్ కుమార్ చౌదా, ఆమదాలవలస డిప్యూటీ ఈఈ బి.లలిత కుమారి, ఎస్ఈఈ టి.ఎస్.ప్రసాద్ బెస్‌హెర్, ఆమదాలవలస ఏఈలు, డీపీఎంయూ బృందం సభ్యులు, ఈఓపీఆర్డీ పి.విజయలక్ష్మి, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ ఆదర్శనీయుడు

ఎల్.ఎన్.పేట: నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి యువతకు ఆదర్శనీయుడు అని లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.కె.మిశ్రో అన్నారు. లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలను వేశారు. చంద్రబోస్ పోరాటం, ధైర్య సాహసాలు ఎంతో గొప్పవని కొనియాడారు. హెచ్ఎం జి.ఎం.పాత్రో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పక్కాగా కుల గణన

పాతపట్నం: మండల కేంద్రంలో నిర్వహించిన కులగణన సర్వేను ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. కులగణన ఈ నెల 28 వరకు జరగనుందన్నారు. గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి కుటుంబ సభ్యుల వివరాలు తెలియజేయాలన్నారు.

కొత్తూరు: కుల గణన పారదర్శంగా చేయాలని ఎంపీడీఓ ఎం.పావని సర్వే బృందాలకు ఆదేశించారు. మండలంబలోని 27 గ్రామ సచివాలయాల పరిధిలో 345 మంది వలంటీర్లు, 260 గ్రామ సచివాలయ సిబ్బంది సర్వే చేస్తున్నట్లు చెప్పారు.

జలుమూరు: మండల పరిధిలోని 24 సచివాలయాల పరిధిలో 55.91 శాతం కుల గణన పూర్తయిందని ఎంపీడీఓ దామోదరరావు అన్నారు. మంగళవారం చల్లవానిపేట సచివాలయంలో జరుగుతున్న కుల గణనను పరిశీలించారు.